క్లుప్తంగా

క్షీరాభిషేకం



జిల్లెల్లలో క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్ల గ్రామస్తులు ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు సర్పంచ్ మాట్ల మధు, శ్రీ సీతారామాలయం అధ్యక్షుడు దుబ్బాక రమేశ్ క్షీరాభిషేకం చేశారు. జిల్లెల్ల శ్రీ సీతారామాలయం పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ.40 లక్షలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నమనేని వెంకట్రావు, మాజీ ఎంపీపీ పూసపెల్లి సరస్వతి, సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, మాజీ చైర్మన్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జిందం చక్రపాణి

సిరిసిల్లఅర్బన్: వీరముష్టి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్‌ను ఆదివారం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీరముష్టి సంఘం జిల్లా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నూతనంగా సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమాకమైన ఉప్పుల లక్ష్మారెడ్డి, కంది భాస్కర్ రెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణిని మర్యాదపూర్వకంగా కలిశారు.

గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల సర్వే



సర్వే చేస్తున్న అధికారులు

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో అధికారులు గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల కోసం సర్వే చేస్తున్నారు. దరఖాస్తుదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు దేవరాజు, వజీర్, అనసూయ పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బీసీలకు రాజ్యాధికారం

బోయినపల్లి: బీఎస్పీతోనే బీసీలకు రాజ్యాధికారం వస్తుందని బీఎస్పీ చొప్పదండి అసెంబ్లీ ఇన్‌చార్జి కొంకటి శేఖర్ అన్నారు. మండలంలోని మల్లాపూర్, రేగులపల్లి బీసీ కాలనీలో మండల కమిటీ సభ్యులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 70 స్థానాల్లో టికెట్లు ఇవ్వడమే లక్ష్యంగా బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు మాంకాళి తిరుపతి, నాయకులు ఇల్లెందుల అరుణ్, సురేందర్, కత్తి సాయి, తదితరులు పాల్గొన్నారు.

కమలనాథుల్లో కలహాలు

- ప్రొటోకాల్ వివాదం
- కర్ణాటక ఎమ్మెల్యే కార్యక్రమంలో భేదాభిప్రాయాలు
- కలుపుకుపోవడం లేదని పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్ నిరసన

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో పార్టీ ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించడం సరైందే కానీ ప్రొటోకాల్ పాటించడంలో ఇష్టానుసారంగా వ్యవహారం ఏంటని బీజేపీ పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నియోజకవర్గం కార్యకర్తల సమావేశానికి కర్ణాటకకు చెందిన దొడ్డబల్లాపూర్ ఎమ్మెల్యే ధీరజ్ మునిరాజ్ రాగా.. బీజేపీ జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌ను వేదికపైకి ఆహ్వానించకుండా అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ముందు జిల్లా నాయకత్వంపై విమర్శలు చేశారు. దీనిపై పార్టీ రాష్ట్ర అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తూ కోపాన్ని ప్రదర్శించారు. వెంటనే బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శీలం రాజు వచ్చి శ్రీనివాస్‌ను వారించారు. కాగా.. బీజేపీ మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి ముఖ్యనేతలకు కూడా ప్రాధాన్యత ఇవ్వలేదన్న విమర్శలు నేతల్లో చర్చకు వచ్చింది. ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా ధీరజ్ మునిరాజ్ వచ్చిన సదర్భంలో నేతల మధ్య మనస్పర్థలు బహిర్గతమవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



నాగుల శ్రీనివాస్‌ను ఓదార్చుతున్న అధికార ప్రతినిధి శీలం రాజు

బీజేపీలోనే సామన్యులకు అందలం

సిరిసిల్లటౌన్: బీజేపీలోనే సామన్యులకు పెద్ద పదవులు అధిష్ఠించే అవకాశం ఉందని భారతీయ జనతా పార్టీలో ఉందని అందుకు తానే నిదర్శనమని కర్ణాటకలోని దొడ్డబల్లాపూర్ ఎమ్మెల్యే ధీరజ్ మునిరాజ్ పేర్కొన్నారు. సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం ఆదివారం బీజేపీ జిల్లా ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు, పార్టీ చేపట్టాల్సిన అంశాలను గ్రామ, మండల, పట్టణ, జిల్లా స్థాయిలోని నాయకులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలను నాయకులు కలుపుకుని పోతే ఎన్నికల్లో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు లగిశెట్టి శ్రీనివాస్, ఆవునూరి రమాకాంత్‌రావు, ప్రతాప రామకృష్ణ, రెడ్డబోయిన గోపి, బర్కం వెంకటలక్ష్మి, ఆడెపు రవీందర్, గౌడ వాసు, ఆడెపు వేణు, మల్లారెడ్డి, శీలం రాజు, గరిపెల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పరిస్థితులపై సమీక్ష

- అస్సాం ఎమ్మెల్యే హెమంగతాకూరియా

వేములవాడ: నియోజకవర్గంలో బీజేపీ పరిస్థితి, బూత్ కమిటీ శక్తి కేంద్రాలు, పార్టీ సంస్థాగత వ్యవహారాలపై అధ్యయనం చేసేందుకు అస్సాంకు చెందిన ఎమ్మెల్యే హెమంగ తాకూరియ ఆదివారం వేములవాడకు చేరుకున్నారు. నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో మాట్లాడారు. వారం రోజులపాటు ఇక్కడే ఉంటూ అన్ని మండలకేంద్రాలు చుట్టుముట్టి రానున్నట్లు ప్రకటించారు. వేములవాడలో పార్టీ గెలిచేందుకు ఎలాంటి ప్రణాళికలు అవసరమో పూర్తి వివరాలు సేకరించనున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ఉపాధ్యక్షుడు గోపు బాలరాజు, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేశ్, పార్లమెంట్ కో–కన్వీనర్ దశరథరెడ్డి, నాయకులు అల్లాడి రమేశ్, తుల ఉమ, రేగుల సంతోష్‌బాబు, ముప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



తాకూరియను సన్మానిస్తున్న నాయకులు

ఎంప్లాయిమెంట్ లేదు



వేములవాడలో మాట్లాడుతున్న క్రిష్టఫర్ తిలక్

- ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టఫర్ తిలక్

వేములవాడ: విద్యార్థుల బలిదానాలతో చలించిన సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని, ఇచ్చిన తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ ఎంటర్‌టెయిన్‌మెంట్ కోసం తప్ప ఎంప్లాయిమెంట్ కోసం కృషి చేయడం లేదని ఏఐసీసీ కార్యదర్శి క్రిష్టఫర్ తిలక్ విమర్శించారు. పట్టణంలోని తాటికొండ రాజయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం వేములవాడ నియోజకవర్గస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో నాలుగింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నా, రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి వస్తే ఎలాంటి పథకాలు అమలు చేయనుందో నాయకులు, కార్యకర్తలు 255 బూత్‌లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయాలని కోరారు. ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. జర్మనీ బాబు గెలిచి వెళ్లినప్పటికీ జనంలోనే ఆది శ్రీనివాస్ ఉన్నాడంటూ ప్రజలకు వివరించాలన్నారు.

స్వచ్ఛంద సంస్థల ముసుగులో మోసం

- డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

స్వచ్ఛంద సంస్థల పేరుతో నియోజకవర్గంలో అడుగుపెట్టి, ప్రజలను మభ్యపెట్టి, అధికారం హస్తగతం కాగానే ఎంజాయ్‌మెంట్ ట్రిప్‌లాగా జర్మనీబాబు, స్వచ్ఛంద సంస్థల పేరుతో మరొకరు.. ఇటీవల వైద్యం పేరుతో సర్వే చేయిస్తూ మరొకరు ప్రజలను మోసం చేసి ఓట్లను దండుకునేందుకు వస్తున్నారని డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ విమర్శించారు. రానున్న ఎన్నికల్లో తన గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

తెలంగాణ ఇచ్చింది మనమే..

- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తామేనని ఇంటింటికి తి రిగి ప్రజలకు తెలియజేయాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేర్కొన్నా రు. సామాజిక తెలంగాణ, పేదలకు పనికొచ్చే తె లంగాణ కావాలని కోరుకున్నప్పటికీ నియంతృత్వ పోకడలతో బీఆర్ఎస్ పార్టీ కొనసాగుతుందన్నారు.

నియామకం

పద్మశాలీ యువజన సంఘం కార్యవర్గం

బోయినపల్లి: మార్కండేయ పద్మశాలీ యువజన సంఘం బోయినపల్లి గ్రామ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఆడెపు శేఖర్, అధ్యక్షుడిగా భీమనాథుని రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దూస శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఆడెపు శ్రీనివాస్, కోశాధికారిగా ఊరగొండ లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శులుగా ఆడెపు రాజమౌళి, శ్రీపతి సాగర్, సలహాదారులుగా బిల్ల రాకేశ్, శ్రీపతి రాజేశ్, కార్యవర్గసభ్యులుగా భీమనాథుని సురేందర్, దూస మధు, వాసాల సాయికిరణ్, సిరిపురం మహేశ్, బిల్ల రమేశ్ ఎన్నికయ్యారు.

22న ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావ సభ



మాట్లాడుతున్న నాయకులు

బోయినపల్లి: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 22న ధర్మ సమాజ్ పార్టీ ఆవిర్భావ సభ విజయవంతం చేయాలని జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు ఎడపెల్లి బాబు కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, మైనార్టీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా డీఎస్పీ పనిచేస్తుందన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ హాజరయ్యే సభ పెద్ద ఎత్తున ప్రజలు హాజరుకావాలని కోరారు. నాయకులు సురేశ్, మధు, అరుణ్, రాజు పాల్గొన్నారు.

బీసీబంధు చెక్కు అందజేత

కోనరావుపేట: మండలం ధర్మారం గ్రామానికి చెందిన చింతకుంట గజానంద్‌కు బీసీబంధు చెక్కును సర్పంచ్ గున్నాల అరుణ అందజేశారు. బీసీబంధు పథకాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తీగల వెంకటి, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప రాములు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి నివాళి



వేములవాడఅర్బన్: రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్



సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లో డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసి ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అయనన్నారు. యువతకు 18 ఏళ్లకు ఓటు హక్కును కల్పిస్తూ యువతను రాజకీయల్లో చురుకుగా పాల్గొనేలా చేసింది అన్నారు. పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: స్థానిక గాంధీచౌక్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నాగుల సత్యనారాయణ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, వెంగల అశోక్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కె.కె.మహేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఎల్లారెడ్డిపేటకు చెందిన 20 మంది యువకులకు కండువాలు కప్పారు. పార్టీ మండలాధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, కార్యదర్శి లింగంగౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాహిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని తడగొండ గ్రామ బస్టాండ్ ప్రాంతంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ (టోని), కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న కేకే

కోనరావుపేట: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేశ్, నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: స్థానిక బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పసుల వెంకటి, జమాల్, సురేందర్‌రెడ్డి, రాజేశం, నరేశ్, రజినీకాంత్, మల్లేశం, దయాసాగర్, సుగుణాకర్‌రెడ్డి, నర్సింగం, రవీందర్, తిరుపతి, రమేశ్, కృష్ణ, సాయి, రాకేశ్ పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు హమీద్, రాజుగౌడ్, లచ్చయ్య, నర్సింలు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల, గ్రామ శాఖల అధ్యక్షుడు తూము జలపతి, సామ మోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

చందుర్తి: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి జెడ్పీటీసీ నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, డీసీసీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళి ఆర్పించారు.

వాహనాల పెండింగ్ చలాన్లు చెల్లించాలి

- బోయినపల్లిలో స్పెషల్ డ్రైవ్
- రూ.60 వేల వరకు పెండింగ్ చలాన్ల వసూలు

బోయినపల్లి: వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లు వెంటనే చెల్లించాలని ఎస్సై మామాడి మహేందర్ అన్నారు. ఆదివారం మండలంలో వాహనాల పెండింగ్ చలాన్ల వసూలుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 75 వాహనాలకు సంబంధించిన పెండింగ్ చలాన్లు రూ.60 వేల వరకు వసూలు చేశారు. అనంతరం మాట్లాడుతూ చాలామంది వాహనదారులు నెంబర్ ప్లేట్‌లలో నెంబర్లు చెరిపేసి వాహనాలు నడుపుతున్నారని, ఇలా చేయడం నేరమన్నారు. ట్రాఫిక్ ఈ–చలాన్ తప్పించుకోవడం కోసం జిమ్మిక్కులు చేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి చర్యలు చేపట్టవద్దని పలువురు వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులు వెంట వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఉంచుకోవాలని ఎస్సై తెలిపారు. ఆయన వెంట ఏఎస్సై బాబు ఉన్నారు.



బోయినపల్లిలో వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్సై

జిల్లాలో చిరుజల్లులు

- ముసురు వర్షం గెరువిచ్చింది
- జిల్లా అంతటా చిరు జల్లులు
- బోయినపల్లిలో అత్యధికంగా 19.1 మిల్లీ మీటర్ల వర్షం
- వేములవాడ, గంభీరావుపేటలో 3.7 మిల్లీ మీటర్ల అత్యల్ప వర్షం

సిరిసిల్ల: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం ముసురు వర్షం గెరువిచ్చింది. జిల్లా అంతటా ఆదివారం తెల్లవారుజామున చిరు జల్లులు కురిశాయి. జిల్లాలో అత్యధికంగా బోయినపల్లిలో 19.1 మిల్లీ మీటర్ల వర్షం పడగా, అత్యల్పంగా గంభీరావుపేట, వేములవాడల్లో 3.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రుద్రంగిలో 15.0, చందుర్తిలో 11.3, వేములవాడ రూరల్‌లో 7.5, సిరిసిల్లలో 4.9, కోనరావుపేటలో 8.6, వీర్నపల్లిలో 7.4, ఎల్లారెడ్డిపేటలో 8.8, ముస్తాబాద్‌లో 6.8, తంగళ్లపల్లిలో 7.0, ఇల్లంతకుంటలో 8.1 మిల్లీ మీటర్ల వర్షం పడింది. జిల్లాలో సగటు వర్షం 8.6 మిల్లిమీటర్లు నమోదైంది. జిల్లాలో వర్షాలు గెరువుఇవ్వడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నారు.



ముసురు తగ్గిన తరువాత సిరిసిల్ల గాంధీచౌక్

అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం

- సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల పట్టణంలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం సరికాదన్నారు. సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపుడుతున్నారని, అధికారులకు తెలిసిన చూడీచూడనట్లుగా వ్యహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని లేనియెడల మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ, సీపీఎం పట్టణ కార్యదర్శి సదానందం, జిల్లా నాయకులు రాజశేఖర్, సూరం పద్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మూశం రమేశ్

ఆడెపు మురళి నిధి లిమిటెడ్ ప్రారంభం

- జిల్లాలో తొలిసారి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సేవలు

సిరిసిల్లకల్చరల్: జిల్లాలో అందుబాటులోకి వచ్చిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యుడు చింతోజు శంకర్ పేర్కొన్నారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ఆడెపు మురళి నిధి లిమిటెడ్ సంస్థను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ప్రజలకు బ్యాంకింగ్ తరహా ఆర్థిక లావాదేవీలకు వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్లలో తొలిసారి నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా కృషి చేసిన ఆడెపు మురళి, శారద దంపతులను అభినందించారు. రాష్ట్ర టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్, దూస రవి, దార్ల సందీప్ తదితరులు ఉన్నారు.



ప్రారంభిస్తున్న డాక్టర్ చింతోజు శంకర్

ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి

- ఆసుపత్రి ఎదుట బంధువుల ఆందోళన



రామకృష్ణ (ఫైల్)

వేములవాడ: వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన రంగు రామకృష్ణ (20) పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆదివారం మధ్యాహ్నం చేరారు. మూడు రోజుల నుంచి అనారోగ్యానికి గురైన రామకృష్ణ జ్వరం మరింత పెరగడంతో ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గి మధ్యాహ్నం 3 గంటలకు ఆసుపత్రికి చేరినట్లు ఆసుపత్రివర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో రామకృష్ణకు ఫిట్స్ రావడంతో ఆక్సీజన్ అందించారు. వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామకృష్ణ మరణించారు. దీంతో వేములవాడలోని ఆసుపత్రి వారిచ్చిన ఇంజక్షన్ వల్లనే మరణించాడని ఆరోపిస్తూ, మృతుడి బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. టౌన్ సీఐ కరుణాకర్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.



ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న రంగు రామకృష్ణ బంధువులు

మణిపూర్ అకృత్యాలకు వ్యతిరేకంగా ర్యాలీకి తరలిరండి

వేములవాడ: మణిపూర్‌లోని కుకీ మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై నిరసన తెలుపుతూ ఈనెల 25న సిరిసిల్ల పట్టణంలో ఉదయం 10.30 గంటలకు ప్రభుత్వ కళాశాల నుంచి గాజుల మల్లయ్య ఫంక్షన్ హాలు వరకు ఊరేగింపు నిర్వహించనున్నట్లు మహిళలై అకృత్యాల వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు ఆదివారం సమావేశమై నిర్ణయించారు. మహిళలు, కార్మికులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరు కావాలని వారు కోరారు. సమావేశంలో బొజ్జ కనుకయ్య, బొడ్డు రాములు, గుండా థామస్, గుంటి వేణు, గొట్టె రుక్మిణి, రాగుల రాములు, పులి రాంబాబు, పోకల సాయికుమార్, ముక్తి కాంత అశోక్, కడారి రాములు, కిషోర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వీర్నపల్లి: మండల కేంద్రంలో మణిపూర్ కుకి మహిళలపై అకృత్యాల వ్యతిరేక కమిటీ ప్రజా ప్రదర్శన సభ పోస్టర్ ను ఎంపీటీసీ అరుణ్‌కుమార్, సీపీఐ పార్టీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్య ఆదివారం ఆవిష్కరించారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు ప్రభాకర్, దేవనందం, సంజీవ్ పాల్గొన్నారు.



పరామర్శ



పరామర్శిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని తిమ్మాపూర్ సహకార సొసైటీ ఉపాధ్యక్షుడు బుగ్గ కృష్ణమూర్తి తల్లి లలితమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు బుచ్చాగౌడ్, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎల్లారెడ్డిపేట: విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మొగిలి లక్ష్మణ్ కోరారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఎస్టీయూ సభ్యత్వ నమోదును ఆదివారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావం కోసం అంకితభావంతో పోరాడిన ఉపాధ్యాయవర్గం ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదానందం, బాధ గోపి, గడ్డం శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల గ్రామంలో పలువురు లబ్ధిదారులకు ఆదివారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కదిరే రజిత, ఉపసర్పంచ్ హన్మంతు, నాయకులు పాల్గొన్నారు.

'రసమయిదే గెలుపు'

ఇల్లంతకుంట: అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి కూడా మానకొండూర్ ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారని బీఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కోకన్వీనర్ మీసరగండ్ల అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.